# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## కోయిల్‌సాగర్‌కు

# తగ్గిన వరద ఉధృతి..

- 2 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల
- తగ్గిన కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ప్రవాహం - 31.6 ఫీట్లకు చేరిన నీటి నిల్వ



నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్ ప్రాజెక్టు

**దేవరకద్ర,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** వర్షాలు తగ్గుముఖం పడటంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి బాగా తగ్గింది.దీంతో బుధవారం కేవలం ప్రాజెక్టు 2 షెట్టర్లను ఫీటు ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి.అందులో 2 షెట్టర్లను తెరిచారు.అయితే ముందు జాగ్రత్తగా ఈ నెల1న ప్రాజెక్టు 11 షెట్టర్లను తెరిచారు. రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి తగ్గుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 31.6 ఫీట్లకు వచ్చి చేరింది. వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం తగ్గింది. దీంతో ప్రాజెక్టులో నీటి స్థోమత తగ్గుతూవస్తుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరడంతో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్దులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను - మిగతా4లో..

## ప్రభుత్వ భూమి పక్కల ప్రైవేటు

# లే అవుట్‌లకు అనుమతిలేదు

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ భూమి,చెరువు శిఖం, కాలువల పక్కన ఉన్న లే అవుట్‌లు అనుమతించబడవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశమై టి.జి బి పాస్ ద్వారా వచ్చిన (4) లే అవుట్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్‌కు వెళ్ళే అప్రోచ్ రోడ్డు, లే అవుట్ లోపల ఉన్న రోడ్లు ప్రభుత్వాన్ని గిఫ్ట్ డీడ్ ముందే చేయాలని అదేవిధంగా 10 శాతం స్థలం ప్రభుత్వానికి మార్టిగేజ్ చేసి ప్రహరీ నిర్మించాలని, అందులో మొక్కలు పెంచాలని సూచించారు. లేఅవుట్‌లో డ్రెయినేజీ, నిబంధనల మేరకు రోడ్లు, విద్యుత్, తాగు నీటి వసతి ఉండాలని సూచించారు. లే అవుట్ ప్రతిపాదనలు కమిటీ ముందు రాకముందే - మిగతా4లో..

## వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లు

# సమర్థవంతంగా నిర్వహించాలి..

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్



నిమజ్జన ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు ఇస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకల సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు వినాయక నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసులు తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఈసారి జిల్లాలో నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వమంతో పని చేయాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం ఈసారి నది అగ్రహారం, జమ్మిచేడు, బీచుపల్లి, జూరాల డ్యాం ఈ నాలుగు ప్రదేశాల్లో నిర్వహించడుతుందని తెలిపారు. ఆర్.డి.ఓ, డి.ఎస్.పి నోడల్ పాయింట్‌లుగా వ్యవహరించాలని సూచించారు. మండల తాసిల్వార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిమజ్జానానికి రూట్ మ్యాప్ సిద్ధం - మిగతా4లో..

## డల్లాస్ అన్నారు...

# కల్లాస్ చేశారు..!!

- ప్రభుత్వాన్ని బద్నాం చేసే వైఖరి మానుకోవాలి...!
- త్వరలో కబ్జాకోర్ల బండారం బయటపెడతాం...!
- మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగరాన్ని డల్లాస్ చేస్తానని, బిఆర్ఎస్ నాయకులు కల్లాస్ చేశారు. అన్ని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకలమహేష్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరదల కారణంగా మృతిచెందిన మృతదేహాలతో కూడా రాజకీయం చేయడం మాజీమంత్రి నిరంజన్‌రెడ్డికి చెల్లిందన్నారు.విపత్తు అంటేనే చెప్పి రాదని, లేకుండా కేవలం ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంలో మాజీ - మిగతా4లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

# మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి..

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సెప్టెబంర్ 4 ప్రభాతవార్త :** పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టీ పూజించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా.విద్యులత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన పెద్ద పెద్ద గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశాక నీటిలో త్వరగా కరగకపోవడమే కాకుండా నీటి కాలుష్యాన్ని చేస్తుందన్నారు. ఇది పర్యావరణాన్ని హాని కలిగిస్తుందని అందువల్ల మట్టి గణపతి విగ్రహాలను పెట్టడం సమాజ హితం అవుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో మట్టి గణపతి విగ్రహాలను పెట్టీ పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా వనపర్తి జిల్లాలో 8 అంగుళాల వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంచనున్నట్లు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా.విద్యులత తెలిపారు.




## ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రజలు, రైతులు..

## తెగిన ఈర్లబండ కల్వర్టు.. గద్వాలకు రాయిచూరు కు రాక పోకలు బంద్..

**గద్వాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నీలహళ్లి, పాతపాలెం మధ్యలో ఉన్న వాగు బ్రిడ్జి గత పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణంలో ఉన్న ఈ బ్రిడ్జి పనులు దాదాపుగా మూడు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కావడం లేదని, దీనిని ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నా రు. గత ప్రభుత్వ యంత్రాంగం కాంట్రాక్టర్లు, ఇట్టి బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందు వల్ల తాత్కాలికంగా మట్టి రోడ్డు వేయడం జరిగింది. ఈ మట్టి రోడ్డు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెగిపోవడం జరిగింది. ఈ మట్టి రోడ్డు తెగిపోయి నాలుగు రోజులు గడుస్తున్న పట్టించుకునే వారు లేరని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. కావున ఇట్టి విషయాన్ని వివిధ గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మార్గంలో వెళ్లే రైతులు, కాలేజీ విద్యార్థులు చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. వాగు దగ్గరకు వెళ్లి మళ్లీ వాళ్ల గ్రామాలకే తిరుగు ప్రయాణం చేస్తున్నారు. ఈ వాగు రోడ్డు మార్గంలో వెళ్లే కర్ణాటకలోని రాయిచూరు, తెలంగాణ గద్వాలకు రెండు రాష్ట్రాల మధ్యలో ఈ వాగు రోడ్డు మార్గం ఉన్నది. కనుక దయచేసి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. పాతపాలెంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, వివిధ గ్రామాల రైతులకు కాలేజీ విద్యార్థులకు అంతరాయం కలగకుండా చూస్తారని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే, స్థానిక ఎమ్మెల్యే ను కోరుతున్నారు. ఈ మార్గం ద్వారా చింతరేవుల, నర్సందొడ్డి , వామనపల్లి, ఉప్పేరు, గుడ్డెం దొడ్డి, వామనపల్లి,ఉప్పేరు, మాల్‌దొడ్డి ద్యాగదొడ్డి, మిర్జాపురం, నీలహళ్లి గ్రామాలప్రజలు ఈ వాగు రోడ్డు మార్గంలో ఇటు రాయిచూరుకు అటు గద్వాలకు అలాగే వెంకటాపురం ఇండియన్ బ్యాంకుకు వెళ్లే వాళ్లకు ఇబ్బందిగా ఉందని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మట్టి రోడ్డు కోట్టుకుపోయిన దృశ్యం

## భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

# రాకపోకలకు అంతరాయం

**అయిజ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవబండ వాగు,పట్టణ సమీపంలోని పోగులోని వాగులు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించాయి. దీంతో ఆ వాగులలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టిరోడ్లు పూర్తిగా కొట్టుకపోవడంతో రవాణాకి ఆయా గ్రామాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయిజ పట్టణం నుండి మేడికొండ పులికల్ గ్రామాలకు రాక పోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి ఏర్పాటుకు చేయాలని ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విన్న వించారు.

# రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మిడ్జిల్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** మిడ్జిల్ పిహెచ్‌సి కస్తూర్బా గాంధి పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో మందులు మందులు ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రోగులతో మాట్లాడుతూ ఏ సమస్యతో వచ్చారని పరీక్షలు నిర్వహిస్తున్నారా మందులు ఇస్తున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. డా.శివకాంత్‌తో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల పిహెచ్‌సిలోకి నీరు రాగా వెంటనే ఆ నీటిని తొలగించాలని రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రికి ఎలాంటి కేసులు వస్తున్నాయని రోజు ఎన్నికేసులు వస్తున్నాయని బుధవారం ఎన్ని కేసులు వచ్చాయని అడిగారు. బుధవారం 15 కేసులు రాగా డెంగీ కేసులు ఎన్ని వచ్చాయని తెలుసుకోగా గత మాసంలో ఏమీ లేవని మరి సెప్టెంబర్ మాసంలో ఒక్క కేసు నమోదు అయిందని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలను తనిఖీ నిర్వహించి అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ పాఠశాల మైదానంలోకి వర్షపు నీరు వస్తుందని మిషన్ భగీరథ పైప్‌లైన్లు, లీకేజీ అవుతున్నాయని వాటివల్ల నీరు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని కలెక్టర్‌కు విన్నవించారు. వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్లను పిలిచి త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. వారి వెంట తహసిల్దార్ రాజు, పిహెచ్‌సి వైద్యాధికారి డా.శివకాంత్, కెజిబివి ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.



పిహెచ్‌సిని పరిశీలిస్తున్న కలెక్టర్

# రూ.1కోటితో సాంస్కృతిక భవనం..

### ఫోటో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తాం : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.1కోటి వ్యయంతో సాంస్కృతిక భవన్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని సుఖజీవన్‌గార్డెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం జరుగుతున్న క్రమంలో వృత్తి పరంగా ఫోటోగ్రాఫర్లు కూడా అప్‌డేట్ కావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అప్పుల కుప్పగా మారిందని,గడిచిన 10 సంవత్సరాల్లో చేసిన అప్పుకు ప్రతినెల రూ.5వేల కోట్ల వడ్డీ కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లో కొత్త అప్పులు చేయక తప్పడం లేదని, చేసిన అప్పుల్లో నుంచి 40వేల కోట్లు ఇప్పటి వరకు వడ్డీకే - మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## మద్దిగట్లలో ఘనంగా

# శ్రీకృష్ణుని శోభాయాత్ర..

**- పల్లకి మోసిన ఎమ్మెల్యేలు జీఎంఆర్,కేఆర్ఆర్.. - కోలాటాలు,భజన కీర్తలతో భారీ ఊరేగింపు..**



మద్దిగట్లలో శ్రీకృష్ణుని శోభాయాత్రలో పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్,కేఆర్ఆర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి

**భూత్పూర్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** అచలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినం కృష్ణాష్టమి రోజున భగవంతుడైన శ్రీకృష్ణుని నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్టించి పదిరోజుల పాటు నిత్యపూజలొనర్చి పదో రోజు బుధవారం భూత్పూర్ మండలం మద్దిగట్లలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని పల్లకిసేవ,శోభాయాత్రను కన్నులపండువగా ఘనంగా నిర్వహించారు.కేసిరెడ్డితన సొంత ఖర్చుతో ఈ బృహ త్తర కార్యక్రమాన్ని నిర్వహించారు.త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి,హిందూ జ్ఞాన వేదిక నేతృత్వం లో సాగిన ఈ కార్యక్రమంలో కోలాటాలు,భజనలు నిర్వహిస్తూ శోభాయాత్రను నిర్వ హించారు.శ్రీకృష్ణుని ఊరేగింపు, శోభాయాత్ర మద్దిగట్ల ఊరంతా చిన్నా,పెద్దా అందరూ కదిలి వచ్చి సందడి నెలకొంది.గ్రామం లో ఎటుచూసినా పండుగ వాతావరణం కన్పించింది.అడుగడుగునా చెక్కభజనలు, కోలాటాలు, ఆడపడుచులు,బాలికలకోలాటాలు,భక్తి గీతాలతో శోభాయాత్ర సాగింది.



శ్రీకృష్ణుని ఊరేగింపు,శోభాయాత్రలో పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే సతీమణి కవిత

**పల్లకి మోసిన ఎమ్మెల్యేలు జీఎంఆర్, కేఆర్ఆర్**

గ్రామంలో నిర్వహించిన భగవానుడు శ్రీకృష్ణుని శోభాయాత్రలో భాగంగా నిర్వహించిన పల్లకిని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎఆర్), నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకూళ్ల రాజశేష్‌రెడ్డి(కేఆర్ఆర్)లు శ్రీకృష్ణుని ఊరేగింపు పల్లకిని కొంత దూరం మోసి పల్లకిసేవ నిర్వహించారు. ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత కూడా కొద్ది దూరం పల్లకిని మోసారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తన నివాసంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని సుందర మనోహర, దివ్య మంగళ విగ్రహాన్ని పలువురు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శోభాయాత్రలో కార్యక్రమ నిర్వహకులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తో పాటు నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి,గూటంశ్రీను,గోవర్ధన్‌గౌడ్,లిక్కి విజయ్‌గౌడ్,తిరుపతిరెడ్డి,కొండన్న, రాంరెడ్డి, గడ్డం శ్రీనివాసులు, గ్రామస్తులు,మహిళలు, బాలబాలికలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





శోభాయాత్రలో కోలాటాలు,భజనలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్థులు,మహిళలు,బాలికలు

## పుష్కరం పాటు పార్టీకి సేవలు

**మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్‌రెడ్డికి ఘనంగా నివాళులు.. మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ కొత్వాల్, నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్.జగదీశ్వర్‌రెడ్డి వర్థంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ జగదీశ్వర్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్సీగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎంతో కృషి చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ పటిష్టత కోసం శ్రమించారన్నారు. దాదాపు 12 ఏళ్లపాటు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత, టిపిసిసి ప్రధానకార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నేతలు చంద్రకుమార్‌గౌడ్, ఎన్పీ వెంకటేష్, డిసిసి మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు బి.మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, విజయ్‌కుమార్, సాయిబాబా, అజ్మత్ అలీ, రాములు యాదవ్, ఆవేజ్, లింగంనాయక్, గంజి ఆంజనేయులు, పీర్‌సాదిక్, తాహెర్, కృష్ణయ్య, పటేల్ వెంకటేష్, హక్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్వర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొత్వాల్, నాయకులు

## ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్‌కు అభినందన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఎన్నికైనటువంటి డా.నూర్జహాన్‌బేగంను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఫార్మసీ కళాశాల సమస్యలకు నిలయంగా ఉండేదని విద్యార్థులు అధ్యాపకుల సమన్వయ లోపం ఉండేదని అలా జరగకుండా అందరిని సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఫార్మసీ కళాశాల అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పియు జెఎసి ఛైర్మన్ బత్తిని రాము, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వంశీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ప్రశాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు**

## ఏర్పాటు చేసుకోవాలి:సిఐ ఆదిరెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో సిసి కెమెరా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి సూచించారు. వినాయకచవితి సందర్భంగా ఉత్సవ కమిటి సమావేశాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు సిసి కెమెరాల అంశం కూడా ప్రస్తావించి ఎక్కడికక్కడ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు సిసి కెమెరాల అంశం కూడా ప్రస్తావించి ఎక్కడికక్కడ కెమెరాలు ఏర్పాటు ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా కూడా క్షణాల్లో తెలిసిపోతుందని అందుకు ప్రజల్లో ఉత్సవ కమిటి సభ్యులు సహకరించాలని సూచించారు. ఒక సిసి కెమెరా 100 కళ్ళతో సమానమని, కెమెరా ఏర్పాటు చేసుకుంటే ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరిగిన క్షణాల్లో తెలిసిపోతుందని నిందితులకు వెంటనే శిక్షపడేలా చూస్తామన్నారు. ఇప్పటికే పలు కాలనీల్లో స్వచ్ఛందంగా నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, అదే స్పూర్తితో వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని సిఐ ఆదిరెడ్డి కోరారు.



మాట్లాడుతున్న సిఐ ఆదిరెడ్డి

## గురుకులాల సిబ్బందిని రోడ్డున పడేయడం తగదు

**మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి**

**మక్తల్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** సుదీర్ఘకాలంగా రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని దాదాపు 6వేల మందిని తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం దుర్మార్గమైన చర్యని మాజీఎంపిటిసి జి.బలరాంరెడ్డి ఆరోపించారు. అరకొర వేతనాలతో గురుకులాల్లో పనిచేస్తూ పేదవిద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బందిని ఏకపక్షంగా విధుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసు కోవడంతో దాదాపు 6వేలమంది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. పాత వారిని తొలగించడంతో పాటు కొత్తగా సిబ్బందిని నియమించుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కొత్తవారి నియామకాల్లో ఆర్‌సిఓలు చేతివాటం ప్రదర్శిస్తూ నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని పునః సమీక్షించి తొలగించిన 6వేల మందిని యధా స్థానంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వారి తరపున పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

## బత్తుల సిద్ధేశ్వర్‌కు పరామర్శ

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** గత 11 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర పటేల్‌ను బుధవారం గాంధీ ఆసుపత్రిలో బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్‌లో ప్రకటించినట్లుగా బిసి కులగణనను చేశాక 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి నేడు ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికలకు పోయేందుకు సిద్ధమవుతున్న సందర్భంగా బిసి సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, దీక్షలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బిసిల వ్యతిరేక ముద్ర తొలగించుకోవాలంటే, కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లాలన్నారు. అలా కాకుండా కోర్టులు అడ్డం పెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లినట్లయితే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఇది చివరి ప్రభుత్వంగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సంగెం సూర్యారావు అన్నారు.



సిద్ధేశ్వరున్ని సన్మానిస్తున్న సూర్యారావు, శ్రీనివాస్ సాగర్

## శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన ఎస్సై

**మల్దకల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలోని బుధవారం తన పోలీస్ కార్యాలయంలో ఎస్సై సురేష్ గౌడ్ శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ గౌడ్ యువజన సంఘాలను, గణపతి ప్రతిష్టించే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాత్మక, నిమజ్జన ఊరేగింపు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. శాంతిభద్రతల విషయంలో అన్ని గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని కోరారు. విగ్రహం ఎత్తు, ఎక్కడ, ఎప్పుడు నిమజ్జనం చేస్తారో పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువు నిండికుండలా ఉన్నాయని నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో తగిన భద్రతా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ , గ్రామపంచాయితీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో ఉండే విధంగా తగిన ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అన్ని గ్రామాల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం ఇవ్వాలి సిపిఎం డిమాండ్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** గడిచిన వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. వర్షాలకు నష్టపోయిన నష్టాన్ని అంచనా వేసేందుకు ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని కనీసం పరామర్శలు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నష్టపోయిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయల నష్టపరిహారంతో పాటుగా ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు తో పాటుగా ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే మండలంలోని ప్రజల సంఖ్యలో ఇండ్లు పూర్తిగా కూలిపోయామని వందల సంఖ్యల్లో పక్షికంగా ఇల్లు దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకునేందుకు తక్షణమే కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యటించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భారతీయుడు మహముద్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పెబ్బేరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పెబ్బేరు నుండి కొల్లాపూర్‌కు ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు నిరంతరం కురుస్తున్న వర్షాలకు శేరిపల్లి వద్ద , వెంకటాపురం గ్రామానికి సమీపాన నిర్మిస్తున్న బ్రిడ్జి ల వద్ద కోతకు గురైన రోడ్డు ను వెంటనే మరమ్మత్తులు చేసి ప్రయాణానికి సహకరించాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారి ఎఈ తో ఫోన్లో మాట్లాడిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు అక్కడ ఉన్న రైతులు వరద నీరు వల్ల పంటలు దెబ్బ తిన్నాయని వాపోయారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రైతులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకల వెంకట్ రాములు యాదవ్, సిఎ భాస్కర్, పాతపల్లి చంద్రశేఖర్ గడ్డం వినోద్, గుమ్మడం వంశి గుమ్మడం అయ్యవారిపల్లి శేరిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణయ్య దశ దినకర్మలో పాల్గొన్న జిల్లెల్ల చిన్నారెడ్డి

పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన గ్రామీణ వికాస్ బ్యాంకు నందు పనిచేస్తున్న గుజ్జుల కృష్ణయ్య అనారోగ్యం రీత్యా చనిపోయిన విషయం తెలుసుకున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం దహన సంస్కరణలకు హాజరు కాకపోడం వల్ల దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని అధైర్యపడవద్దని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



శేరిపల్లి వాగును పరిశీలిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి కార్యకర్తలు



కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

## ఈర్లబండ కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే

**గద్వాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కేటిదొడ్డి మండలం ఈర్లబండ, పాతపాలెం గ్రామాలకు మధ్యఉన్న కల్వర్టు తెగిపోవడం జరిగింది. ఇది తెలిసిన ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని కల్వర్టును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి, అలాగే గ్రామాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశాలిచ్చారు. గట్టు మండల కేంద్రంలో ఉన్న గట్టు చెరువును ఎమ్మెల్యే పరిశీలించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువుకు వస్తున్న వరద నీటిని మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. వరద నీరు ఉధృతంగా వస్తుండడంతో వారంలోపు చెరువు పూర్తిస్థాయిలో నీటి మట్టానికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో సాగు నీటిని ఇబ్బంది లేకుండా రైతులు పొదుపుగా నీటిని వాడుకుని సాగు విస్తీర్ణం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణరెడ్డి, గడ్డం క్రిష్ణరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ బజారి క్రిష్ణ, వెంకన్ గౌడ్, అలిబెంచి రాజప్ప, గ్రామస్తులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఈర్లబండ , పాతపాలెం
గ్రామాల మధ్య తెగిన కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## పోషణ మాసం కార్యక్రమాలు గ్రామాల్లో విజయవంతం చేయాలి

**మల్దకల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మల్దకల్ గ్రామపంచాయితీ భవనంలో పోషణ మాస ఉత్సవాల సందర్భంగా షెడ్యూల్ ప్రకారం గ్రామ ఆరోగ్య పోషణ విద్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగరాణి, ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఆరోగ్య పోషణ విద్య దినోత్సవం లబ్ధిదారులందరికి గ్రామపంచాయితీలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఒకే వేదిక మీద గర్భిణీ, బాలింతలకు మరియు చిన్నారులందరికి వ్యాక్సినేషన్ అందించడంతో పౌష్టికాహార పంపిణీ, పిల్లల బరువులు, ఎత్తులు తూచి పోషకాలోపం, గల చిన్నారులను గుర్తించడం, గర్భిణీ, బాలింతల, చిన్నారుల ఆరోగ్యంపై ఆరోగ్య మరియు పోషణ సలహాలు సూచనలు లబ్దిదారులకు అవగాహన కల్పించడం, అనంతరం పౌష్టికాహార పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలన్ని నిర్వహించడం జరిగింది. గ్రామాల పరిధిలో నెలలో మొదటి విహెచ్ఎస్‌యన్‌డి లో ఈ కార్యక్రమాల నిర్వహించడం వల్ల ఆన్‌లైన్ రిపోర్టింగ్ సరైన పద్దతిలో నమోదు కావడం జరుగుతుంది. అన్నిరకాల సేవలు లబ్దిదారులకు ఒకే వేదిక మీద అందించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో ఆరోగ్య పోషణ విద్య దినోత్సవాన్ని ప్రతి నెల నిర్వహించాలని సూచించనైనది. అనంతరం పోషణ ప్రతిజ్ఞ, చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిడిపిఓ నాగరాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యామిని, హెల్త్ సూపర్‌వైజర్ , ఎఎన్‌యం లు, అంగన్‌వాడి టీచర్లు లక్ష్మి, రంగమ్మ, సురేఖమ్మ, మహేశ్వరి, పుష్పలత, సునీత, నవీన, ఆశాకార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొనడం జరిగింది.



గ్రామపంచాయితీ భవనంలో పోషణ మాస ఉత్సవాలు

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

**జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్పు రెడ్డి**

**గద్వాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించి ఇప్పటికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్పు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీలో పాల్గొనే వారి వయస్సు 25సంవత్సరాల లోపు కలిగి ఉండాలని అన్నారు. ఈ క్విజ్ నాలుగు దశలలో ఉంటుందని మొదటి దశ జిల్లా స్థాయిలో, రెండవ దశ రాష్ట్ర స్థాయిలో, మూడవ దశ జోనల్ స్థాయిలో, నాలుగవ దశ దేశ స్థాయిలో జరుగుతాయని తెలిపారు. మొదటి జిల్లా స్థాయిలో పాల్గొనే విద్యార్థులు ఆర్బిఐ పోర్టల్ నమోదు చేసుకొని అంతర్జాలంలో పరీక్ష రాయలని, మిగిలిన దశలలో విద్యార్థులు స్వయంగా పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ క్విజ్ పోటీలు ఆంగ్లం, హిందీ భాషలలో ఉంటుందని దీనికి సంబంధించి ఆర్థిక వ్యవస్థ, క్రీడలు, చరిత్ర, సాహిత్యం, సైన్స్, టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీకి సంబంధించిన విషయాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఇద్దరు విద్యార్థులు కలిసి ఒక టీంగా ఏర్పడి నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు అని పరీక్ష 19వ తేదీ నుండి 21 వ తేదీ మధ్యలో ఉంటుందని ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఎప్పుడైనా ఎక్కడి నుండైనా రాయవచ్చు అని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు ప్రైజ్ మనీ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతిగా రూ.10 లక్షలు, 2వ బహుమతిగా రూ.8 లక్షలు, 3వ బహుమతిగా రూ.6 లక్షలు, అదేవిధంగా జోనల్ స్థాయిలో మొదటి బహుమతిగా రూ.5 లక్షలు, 2వ బహుమతిగా రూ.4 లక్షలు, 3వ బహుమతిగా రూ.3 లక్షలు, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిగా రూ.2 లక్షలు, 2వ బహుమతిగా రూ.1.5 లక్షలు, 3వ బహుమతిగా రూ.1 లక్ష ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కావున జిల్లాలో ఏర్పడే డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈ కార్యక్రమం పై దృష్టి పెట్టి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలని కోరారు.



## సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా

**అమరచింత సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 4,5వ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం సిపిఐ నాయకులు కాలనీవాసులుతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిపిఐ మండల పట్టణ కార్యదర్శులు అబ్రహం, భాస్కర్‌లు మాట్లాడుతూ, ఈ రెండు వార్డుల్లో పాత ఐరన్ పోల్స్ ను తొలగించాలని, మరుగుదొడ్లు నిర్మించాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కోల్పోయిన బాధితులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు దళిత కాలనీలపై మున్సిపల్ అధికారులు వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. ఐదో వార్డులో 1984 లో నిర్మించిన హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి మరమ్మత్తుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరం కోసం గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతున్నామని అయినప్పటికి మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వెంటనే డ్రైనేజీలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అమరచింత మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆందోళన చేపడుతుందని అన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కాని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్ యూసుఫ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రవీందర్ ,శ్యాంసుందర్ ,కుతుబ్ ఇజ్రాయిల్ తో పాటు నాలుగు, ఐదు వార్డుల కాలనీవాసులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా దృశ్యం

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తెగిపోయిన భీమా కాలువను వెంటనే నిర్మాణం చేయాలి.. సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** అకాల వర్షాల వల్ల కాల్వరాల దగ్గర భీమా కాలువ తెగిపోయి పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని అదేవిధంగా తెగిన, భీమా కాల్వను వెంటనే మరమ్మత్తులు చేయించి ఆ కాలువ నుండి ముందుకు వెళ్లే సాగునీటిని పంపాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాడు భీమా తెగిపోయిన కాలువను వారు పరిశీలించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం వల్ల భీమా కాల్వ తెగిపోయి దాని కింద ఉన్న పంటలు నష్టపోవడం జరిగింది, తెగిపోయి ఐదు రోజులు అవుతున్న కాల్వ మరమ్మత్తులు చేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రి స్పందించి నిర్మాణం చేపట్టాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, ఎవరైనా అకాల వర్షాలకు చనిపోతే 25 లక్షల రూపాయలు ఇవ్వాలని, మట్టి మిద్దెలు కూలిపోతే పదివేల రూపాయలు ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఉప తహశీల్దార్ మాట్లాడుతూ మీరు చెప్పిన అంశాలను పై అధికారులకు తెలియజేసి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, నక్క ఆంజనేయులు, నరసింహ, వెంకన్న గౌడ్, కృష్ణయ్య, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



తెగిన భీమా కాలువను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

## ఓటర్ జాబితా సవరణను పకడ్బందీగా చేపట్టాలి

**ఇంటింటి ఓవర్ జాబితా సర్వేను పరిశీలించిన తహశీల్దార్**



ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

**ఇటిక్యాల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ఓటర్ జాబితా సవరణలో తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని అదేవిధంగా 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను కొత్తగా బి ఎల్‌ఓలు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తహశీల్దార్ నరేందర్ ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండల కేంద్రంలో బిఎల్‌ఓలు ఓటర్ నమోదు ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండల కేంద్రంలో బిఎల్‌ఓలు ఇంటింటి ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుండగా తహశీల్దార్ నరేందర్ ఆర్ఐ భీమ్ సెన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఓటర్ జాబితా సవరణను బిఎల్‌ఓలు తప్పులు లేకుండా చేపట్టాలని ఆదేశించారు.

## కేటిదొడ్డి ఎస్ఐగా బి.శ్రీనివాస్

**గద్వాల ,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కేటీ దొడ్డి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బి.శ్రీనివాస్‌లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోయే గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలియజేశారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ రావు, గద్వాల్ డిసిఆర్బికి బదిలీపై వెళ్లారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే



**గద్వాల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన యువ రైతు వడ్డే మల్లేష్ తేలు కాటుకు గురి అయ్యి బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని వెంటనే గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులకు పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి విజయ్ కుమార్, కిట్టు నాయుడు, రమేశ్ నాయుడు, పాండు, శేఖర్‌రెడ్డి, మధు, కౌన్సిలర్స్ మురళి, దౌలు ఉన్నారు.

## అంబేద్కర్ అడ్మిషన్ గడువు పొడిగింపు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో 1,2,3 ఇయర్‌లో చేరేందుకు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించినట్లు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లర్నర్ సపోర్టు సెంటర్ సమన్వయకర్త భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ పొందాలనుకున్న విద్యార్థులు తప్పనిసరిగా లెర్నర్ సపోర్టు సెంటర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**రూ.20వేల నష్టపరిహారం ఇవ్వాలి**



పంటలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**మిడ్జిల్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెగిపోవడం అధికారుల నిర్లక్ష్యమే అని అలాగే పంట పొలాల్లో ఇసుక దిమ్మెలు ప్రభుత్వమే తీసివేయాలని పనులు వెంటనే చేపట్టి రైతులను ఆదుకోవాలని తెలిపారు. పొలాలు మునిగిపోయి రైతులు కష్టపడి పండించిన పంటలు కళ్లముందే మునిగిపోయాయని రైతులు దు:ఖసాగరంలో ఉన్నారని ప్రభుత్వం అండగా ఉండి రైతులకు తక్షణ సహాయం రూ. 25వేలు అందించాలని కోరారు. వారి వెంట కార్యవర్గ సభ్యులు కిల్లెగోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే జగన్, రైతు సంఘం కార్యదర్శి లక్ష్మయ్య, వారి వెంట రైతులు చిక్కొండ రాములు, రాఘవేందర్, నాగయ్య, పకీర్‌గౌడ్, పార్వతమ్మ, జంగయ్య, లక్ష్మయ్య, కృష్ణ పాల్గొన్నారు.

# రుణమాఫీ రైతుల వివరాలు నమోదు

**ఇటిక్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇప్పటికే రేషన్ వార్డులో కార్డుల లేకుండా బ్యాంకులలో రైతుల పంట రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం రైతుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో తనలో 28వ తేదీ నుండి మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఆయా గ్రామాల ఏఈఓ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా బుధవారం ఉదండాపురం. షాబాద్. శనగపల్లి క్లస్టర్ పరిధిలో రేషన్ కార్డులు లేని రైతుల. కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ప్రత్యేక యాప్ లో కుటుంబ సభ్యుల ఫోటో లను సెల్ఫీ తీసి యాప్‌లో నమోదు చేస్తుకున్నారు. ఉండదపురం గ్రామంలో 103. షాబాద్ క్లస్టర్ లో 194 మంది రుణాలు పొంది రేషన్ కార్డు లేని వారు ఉన్నట్లు వీరందరికీ ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తామని రేషన్ కార్డు ఉండి 2 లక్షలకు పైబడిన రైతుల వివరాల నమోదుపై ప్రభుత్వంఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని అలాగే రుణం పొంది రైతు మరణిస్తే అలాంటి వారిని కూడా నమోదుపై ఎలాంటి ఆదేశాలు అందలేదని ఆదేశాలు రాగానే 2 లక్షల పై బడిన రైతుల నమోదు కార్యక్రమం చేపడుతామని వ్యవసాయ అధికారి రైతులకు వివరించారు. ఏఈఓ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం!



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** సకల జీవకోటికి ప్రాణవాయువుతో పాటు పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటి సంరక్షిద్దామని భైరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దార్ల కుమార్ అన్నారు. మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ దార్లకుమార్ గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేసి స్వయంగా తాను కూడా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా దార్లకుమార్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటి వృక్షాలను పెంచుదామన్నారు.కార్యక్రమంలో నాయకులు జంగయ్య ,చెన్నయ్య, మహేష్, నర్సింహ్మా, ముత్యాలు, యాదయ్య, ఎల్లయ్య, అంజయ్య, కొండలు రావు తదితరులు ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్,సెప్టెంబరు04 ప్రభాతవార్త:** మండలం లోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొంత కాలంగా ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన రఘువీర్ నామాజీ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో ఉట్కూర్ మండలం పెద్దజట్రం పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం కర్ని హైస్కూల్ వద్దకర్ని కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఆయనను పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలుపలికారు. కార్యక్రమంలో జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, ప్రధానోపాధ్యాయులు హనుమంతుగౌడ్, డి.వెంకటేష్, ఉపాధ్యాయులుఎల్లప్ప,నరేష్, తిరుమల, రూప, గురురాజ్, విదుర్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన డాక్టర్ కోళ్ల నర్సింలు



డా. కోళ్ల నర్సింలు, ప్రధానోపాధ్యాయుడు

**కోయిల్‌కొండ,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డా. కోళ్ల నర సింహులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనం దిస్తూఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఇబ్రహీంనగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు డా.కోళ్ల నరసింహులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంపట్ల మండలం లోని ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోబోతున్నారు.

# బాధితులకు మున్సిపల్ చైర్మన్ చేయూత



నిత్యవసర సరుకులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని విద్యానగర్లో నివసిస్తున్నకురువ బాలప్ప ఇల్లు గడచిన నాలుగు రోజుల వర్షాలకు ఇల్లు కూలి పోవడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవి కుమార్‌యాదవ్ చేయూతనిచ్చి ఆదుకున్నారు. విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న కురువ బాలప్పఇల్లు బుధవారం రోజు ఉదయం కూలిపోవడంతో స్థానిక మాజీ వార్డు మెంబర్ కురువ లక్ష్మన్న తక్షణమే స్పందించి మున్సిపల్ చైర్మన్‌కు సమాచారం అందించడంతో కాలనీలో కురువ సంఘం యాదవ భవనంలో తాత్కాలికంగా ఉండేందుకు ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులను మున్సిపల్ చైర్పర్సన్ అందజేశారు. ఇల్లు కూలిపోయిన కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు తాము ప్రయత్నిస్తామని ప్రభుత్వంద్వారా ఆర్థిక సాయం అందించడమే కాకుండా ఇల్లు మంజూరు చేయించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామని మున్సిపల్ చైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు రావుల వెంకటేష్, మల్లమ్మ, బాలమ్మ, తదితరులతో పాటుగా కాలనీవాసులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ వితరణ



ప్రధానోపాధ్యాయుడికి మైక్ సెట్ అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు వర్కటం జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మైక్ సెట్‌ను విరళంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మఖ్తల్ నియోజకవర్గంలో విజయ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కి తమ వంతు చేస్తున్న ప్రయత్నాల పట్ల జూరాల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వర్కటం జగన్నాథ్ రెడ్డి సోదరుడు వర్కడం శ్రీనివాస్‌రెడ్డి పాఠశాలకు మైక్ సెట్ అందించడంతో పాటుగా పాఠశాల మరమ్మత్తుల కోసం తాము సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూరాల గ్రామం మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమూద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని జక్లేర్‌కు చెందిన ఆశా కార్యకర్త లక్ష్మి ఇటీవల పని ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని, ఆమె మృతితో రోడ్డున పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆశా కార్యకర్తలకు అరకొర వేతనాలు చెల్లించి వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి అన్నారు. వేళాపాళా లేకుండా ఆశా కార్యకర్తలతో శ్రమను చేయించుకుంటూ వారి ప్రాణాల మీదకు తెస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా లక్ష్మీ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు, సామాజిక కార్యకర్త లక్ష్మణ్, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, ఇందిర, అనిత, యశోద, అమీనాబేగం, లక్ష్మి, ఎం.రాధ, ఎ.సుజాత, కె.సుజాత, ఎస్.పార్వతమ్మ, జి.వెంకటమ్మ, పద్మ, నరసింగమ్మ, విజయమ్మ, ఆశమ్మ, రసీదాబేగం, బాలమ్మ, మంజుల, రేణమ్మ, పి.లావణ్య,ఎన్.అనురాధ, మహేంద్ర, రేణమ్మ, నర్మద, సుజాత పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో పండుగలు నిర్వహించుకోవాలి



శాంతి పరిరక్షణ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

**జల్లాఘణపురం సెప్టెంబర్4 ప్రభాతవార్త:** ప్రజలు ఐక్యమత్యంతో శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని మండల ఇంచార్జ్ ఎస్సై నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం అన్ని పార్టీలతో పాటు సమావేశం నిర్వహించారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మండలంలో అన్ని మతాలవారు ఐక్యమత్యంతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారు ఏర్పాటు చేసే స్థలంతో పాటు దానికి సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్లో అందించాలని సూచించారు. విద్యుత్ సౌకర్యంతో పాటు మైక్ సౌండ్ ల నిర్వహణను అనుమతులు తీసుకోని ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు బాలకృష్ణయ్య,విక్రం ,బాబన్న, యాదయ్య, రమేష్ ,ఇంతియాజ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకుంటాం

■ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



కూలిపోయిన ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని కేశవనగర్, చెన్నకేశవనగర్, యాదవనగర్ ప్రాంతాల్లో ఇండ్లు కూలిపోయిన బాధితులనుప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.బుధవారం పట్టణంలోని కేశవనగర్‌లో ఆయన పర్యటించి ఇండ్లు కూలిన బాధితులను పరామర్శించారు. ఇండ్లు కూలిపోయిన వారికి త్వరలోనే ఇందిరమ్మఇండ్ల ఎంపికలోప్రథమ ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. శిథిలావస్థకు చేరినఇండ్లలో ఎవరు కూడా నివాసం ఉండవద్దని ఆయన సూచిం చారు. ఆయన వెంటతహసిల్దార్ సతీష్‌కుమార్,మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## గద్వాల మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చెపట్టిన హనమ్మంతు



బాధ్యతలు చేపట్టిన మార్కెట్ చైర్మన్ హన్మంతు, చైర్మన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా కురువ హనమంతు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్‌గా శ్రీకాంత్ మరో 10 మంది సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, దౌలు, నాయకులు రామకృష్ణ ఉరుకుందు, నవీన్ మమబూబ్‌నగర్, శేఖర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయశాఖ జేడి పుష్పలత మార్కెట్ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులను సన్మానం చేశారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందజేత



బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**మూసాపేట,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని స్ఫూర్తి తండాలో భారీ వర్షాల కారణంగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మూడవత్ కరే అమ్రియా నాయక్ పెంకుటిళ్లు పూర్తిగా కూలిపోయిన దగ్ధమైన విషయం తెలుసుకుని, నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మండల తహసిల్దార్ బ్రహ్మంగౌడ్ మండల అధికారులతో కలిసి క్రరే అమ్రియా నాయక్ నివాసాన్ని పరిశీలించి వారికి తమవంతు ఆర్థిక సహాయం అందజేసి, వంట సామానులు తీసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొన్నిరోజులు ఉండాలని భరోసా కల్పించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలియజేసి, బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శక్తి చంద్రశేఖర్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. లక్ష్మినారాయణ, చక్రాపూర్ యూత్ అధ్యక్షులు బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి బగ్గి కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, జానంపేట ఎంపిటిసి కృష్ణయ్య సుధాకర్‌రెడ్డి, జానంపేటఎంపిటిసి కృష్ణయ్య,సామ్యనాయక్, ఉమాపతి నాయక్, కొమిరెడ్డిపల్లి పటేల్ నరసింహారెడ్డి, ఉప్పరి చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

## ఫారెస్టు డిపార్టుమెంట్‌కు నూతన ట్రైనింగ్ (ఐఎఫ్ఎస్) అధికారి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఫారెస్టు డిపార్టుమెంట్‌కునూతన ట్రైనీఐఎఫ్ఎస్ అధికారి కెవివిఎస్ ప్రసాద్‌రెడ్డి రావడం జరిగింది.బుధవారంఉదయం జిల్లాఎస్పీయోగేష్ గౌతమ్‌ను కలిసిపూల మొక్కనుఅందజేశారు. ఎస్పీట్రైనీఐఎఫ్ఎస్ అధికారికిశుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**అడ్డాకుల,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన జెసిపి లక్ష్మణ్, ఎండి ఘోష్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు బుధవారం లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, మూర్కెట్ కమిటి డైరెక్టర్ బొక్కలపల్లి శేఖర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు, గ్రామ పార్టీ అధ్యక్షులు పరశు రాములు,రవిందర్‌రెడ్డి, ఎల్లన్న, ప్రేమ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెగిన కేఎల్ఐ డీ-82...

**వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపంలోని పోతేపల్లి రోడ్డులో గల లచ్చపురం సమీపంలో కేఎల్ఐ డీ-82 కాల్వకు గండి పడటంతో సాగునీరు వృధాగా పోతుంది. కాల్వ తెగిపోవడంతో పంట పొలాల్లోకి సాగునీరు వృధాగా పోవడంతో పంటలు పూర్తిగా నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండి పడిన కాల్వను వెంటనే పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నామని ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల యందు మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్సీలకు 5 సీట్లు, బీసీకి ఒక సీటు, మైనార్టీలకు ఒక సీటు, ఓబీసీ, ఈబీసీ వారికి ఒక సీట్ల చొప్పున మిగిలి ఉన్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్మిషన్లకు చివరి గడువు ఈ నెల 6వ తేదీ అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

**వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో పకాడి లక్ష్మమ్మ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహకారంతో అందించిన రూ.3వేలను ట్రస్ట్‌సభ్యులు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, ఈశ్వర్, శశికుమార్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్‌గా రాఘవేంద్రచారి

**దేవరకద్ర,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధాన దేవాలయాలలో ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మెన్‌గా దేవాలయం వంశపారంపర్య ధర్మకర్త ఆర్.రాఘవేంధ్రాచారిని ఈ నెల1న దేవాదాయ శాఖ నియమించింది. ఈవిధంగా దేవాలయం చైర్మెన్‌గా రాఘంవేంధ్రచారి నియమింపబడటం ఇది రెండవసారి. దాదాపు ఏడాది పాటు దేవాలయం చైర్మెన్‌గా రాఘంవేంధ్రచారి కొనసాగుతారు. దేవాలయం చైర్మెన్‌గా నియమింపబడినందుకు రాఘంవేంధ్రచారిని దేవాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్‌తో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మెన్ రాఘంవేంధ్రచారి మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి తన సాయశక్తుల కృషిచేస్తానన్నారు. దీనికి అందరూ సహాయసహకరాలు అందించాలని ఆయన కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**పెబ్బేరు సెప్టెంబర్4 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలోని బైపాస్ లో బుధవారం రోజు బైక్‌లు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలలో గుట్కాలు అక్రమంగా తరలిస్తున్నారని వాహానాలను తనిఖీలు చేశారు. బైకులకు హెల్మెట్ లేకుండా నడుపుతున్నారని వారిని ఆపి సూచనలు చేశారు. హెల్మెంట్ తప్పక ధరించాలని ఆక్సిడెంట్ జరిగినప్పుడు హెల్మెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు కానిస్టేబుల్ బాలరాజు, మాలిక్ నాయక్ పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై సి.రాముడు బాధ్యతలు

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై సి. రాముడు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకు ముందు వనపర్తి జిల్లా ఇంటిజెన్స్ ఎస్సై విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు రావడం జరిగింది. ఇంతకు ముందున్న ఎస్సై కృష్ణ ఎస్సై కృష్ణదేవ్ లాంగ్ లీవ్‌లో వెళ్లడం జరిగింది. నూతన ఎస్సై రాముడు, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,ఎస్పీ కార్యాలయంలో పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాముడు మాట్లాడుతూ పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ముఖ్యం



పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉట్కూర్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి కేంద్రాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్యామ్, మ్యామ్ పిల్లలకు ఆరోగ్య సలహాలను ఇస్తూ ఆహారంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి. ఎటువంటి ఆహారము తీసుకోవాలో విషయాలను తల్లిదండ్రులకు చెప్పారు.ప్రతినెల అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు బరువు, ఎత్తు చూడడం జరుగుతుందనిఎత్తు ఆధారంగా వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గట్లు పెరగడం జరుగుతుందని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. భవాని,ఆరోగ్య విస్తరణఅధికారి విజయకుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ, కవిత, ఆశా కార్యకర్తలు శివమ్మ, సోనీ, తిమ్మప్ప, అంగన్‌వాడి టీచర్లు సావిత్రమ్మ, పార్వతమ్మ, జ్యోతి, ఆర్షియా, పర్వీన్ పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కబ్జాదారుల నుంచి చెరువులను రక్షించాలి

**మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. కాంత్‌కుమార్**



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా చెరువులు కబ్జాదారుల నుండి రక్షించాలని మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.కాంత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రిజర్వాయర్లు 2, చెరువులు, కుంటలు 642 ఉన్నాయని గ్రామస్థాయిలో వందల ఎకరాల సరిహద్దు శిఖరములు, చెరువులు, చెరువుల మీద నీటి నిల్వ ప్రాంతం క్రింద భూమితో గొలుసుకట్టు అలుగుల భూమి కిలోమీటర్ల మేర ఉన్న చెరువులు నేడు లేవని కారణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం లేదా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అన్నారు. నాడు వందల ఎకరాల చెరువులు నేడు 10 ఎకరాల కూడా లేవని చెరువులు, కుంటలు, కబ్జాకు గురవుతున్నాయని ఎస్సారెస్పీ,తహసిల్దార్, కలెక్టర్‌లకు ఎన్నోసార్లు వినతి పత్రాలుఇచ్చి చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు శిఖాలు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చెప్పిన విధంగా జిల్లాలోని చెరువుల కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని చెరువులను కుంటలను కాపాడాలని ప్రతి మండలా నికి నలుగురిని సర్వేయర్లను ఏర్పాటు చేసి ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ హద్దులు ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని డిమాండ్ చేశారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండలంలోని దండు నుంచి కాట్రేవుపల్లికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి రోడ్డుకు ఇరువైపులా అనుమతి లేకుండా వెలసిన ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద దండు, రుద్రసముద్రం, కాట్రేవుపల్లి, ఎర్నాగన్‌పల్లి గ్రామాల రైతులు ధర్నా చేపట్టారు. దాదాపు 5 గ్రామాల రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఈ రహదారి ఏకైక మార్గమన్నారు. అయితే గత కొంతకాలంగా రోడ్డుకు ఇరువైపులా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో రహదారి పూర్తిగా ధ్వంసమై కాలినడకన వెళ్లేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయమై వారం రోజుల క్రితం తహసిల్దార్‌కు విన్నవించినప్పటికి ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని, లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తామని రైతులు అన్నారు. అనంతరం తహసిల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

# భూత్పూర్‌లో డప్పు కళాకారుల ప్రదర్శన..ర్యాలీ



భూత్పూర్ చౌరస్తాలో ర్యాలీ, ప్రదర్శన నిర్వహిస్తున్న డప్పు కళాకారులు

**భూత్పూర్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారులు బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో డప్పులతో ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు. తమను ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని,ఫింఛన్ సౌకర్యం కల్పించాలని,సామాజిక భద్రత కల్పించాలని కళాకారుల సంఘం అధ్యక్షుడు మహిబు అన్నారు. ర్యాలీ పట్టణంలోని జాతీయ రహదారి కూడలి,మార్కెట్‌ల మీదుగా సాగింది. డప్పు కళాకారులు డప్పుల మోత,దర్వుతో తమ డిమాండ్లను తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతమను గుర్తించి ప్రభుత్వపథకాలను తమను భాగస్వాముల్ని చేయాలని కళాకారుల సంఘం సభ్యులు మహిబు, బాలయ్యతదితరులు పేర్కొన్నారు. తొలుత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీం రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కోయిల్‌సాగర్‌కు తగ్గిన వరద ఉధృతి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు తెరిచిన షెట్టర్లసంఖ్య తగ్గడంతో బండర్‌పల్లివాగుఉధృతి కూడ తగ్గింది. బండర్‌పల్లి వద్ద అంత ర్జాతీయ రహదారిపై ఉన్నపాత వంతెనను చెక్‌డ్యాంగా మార్చారు. అంతేగాకుండా ఈ వాగు పై పలు చెక్‌డ్యాంలను నిర్మించారు. దీంతో వాగు పరిసరగ్రామాలలో భూగర్భజాలలు బాగా పెరిగాయి. వాగు పరిసరాల లో దాదాపు20గ్రామాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర, చిన్నచింతకుంట, నారాయణపేట జిల్లాలో నిధన్వాడ మండలాలలోప్రాజెక్టు పరిదిలోకి వస్తాయి. దీంతో ఈ గ్రామాలలో వాగు ప్రభావం బాగా కనిపించింది.

## ప్రభుత్వ భూమి పక్కల ప్రైవేటు లే అవుట్‌లకు అనుమతిలేదు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రోడ్లుభవనాలు, విద్యుత్ శాఖ అధికారులు కలిసి సైట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. చెరువు శిఖం భూమి, బఫర్ ఏరియా, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమిలో ఉంటే ముందే గుర్తించి లే ఔట్ తిరస్కరించాలని సూచించారు. నేడు 4 లే ఔట్‌లు కమిటీ ముందుకు ఆమోదానికి తీసుకురాగా పరిశీలించి ఒక డ్రాఫ్ట్ లే ఔట్ ను ఆమోదించి మరో లే ఔట్ ను షరతులతో ఆమోదించారు. మిగిలిన రెండు లే అవుట్‌లు వివిధ కారణాలతో పెండింగ్ లో పెట్టారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటే శ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ ఈ.ఈ మధుసూదన్ , రోడ్లు భవనాల డి.ఈ సీతారామ స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, విద్యుత్ శాఖ ఈ.ఈ, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.1కోటితో సాంస్కృతిక భవనం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చెల్లించడం జరిగిందని, రైతు రుణమాఫీకి 20 వేల కోట్లు అయిందన్నారు. గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాల ద్వారా ప్రజలకు సహాయం అందిస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో ఫోటోగ్రాఫర్ల ప్రాధాన్యత ఇస్తామన్నారు. గ్రామాల్లో కుల సంఘాలకు ఇచ్చిన కమ్యూనిటీ భవనాలు చాలా గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, శివ, శేఖర్ తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేయాలని, అందుకు అవసరమైన రోడ్లను మరమ్మతులు చేపట్టాలని అన్నారు. గణేష్ నిమజ్జనం వద్ద సరైన బందోబస్తు ఏర్పాటు చేయాలనీ పోలీస్ అధికారులు తెలిపారు. వైద్యాధికారులు నిమజ్జన ప్రదేశాల వద్ద వైద్య సేవలు అందించడానికి మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. నది ప్రాంతంలో ఈతగాళ్లను అందుబాటులో ఉంచి, వారికిప్రత్యేక టీషర్ట్‌లను అందజేయాలన్నారు. సంబంధిత మండల తాసిల్దార్‌లతో మత్స్యశాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సమన్వయం చేసు కోవాలని అన్నారు. పరిశుభ్రత, తాగునీరు ఏర్పాట్లు, రోడ్లు మరమ్మత్తులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలలో లైటింగ్, పవర్ జనరేటర్లను, బ్యారికేడింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండాచర్యలు తీసువాలని, అదనపు ట్రాన్స్ఫార్మర్లుసిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గణేష్ వేడుకలు మొదలు నిమజ్జనం పూర్తయ్యే వరకు అగ్ని మాపకసిబ్బంది అప్రమత్తంగాఉండాలని అగ్ని మాపక శాఖ అధికారులకు సూచించారు. ఎక్సైజ్ అధి కారులు నియజ్జనం సమయంలో మద్యం షాపులను ముందు గానే మూసి వేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతా వరణంలో నిర్వహించడానికిఅన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని, నిమజ్జన ప్రదేశాల వద్ద సీసీటీవీ కెమారాలు, కమాండ్ కంట్రోల్ బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. డి.జే.లకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో గణేష్ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ చందర్, డి.ఎస్.పి సత్య నారాయణ, ఏవో వీరభద్రప్ప, ఇతర సంబంధితజిల్లా అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ అన్నారు.. కల్లాస్ చేశారు..!!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. గతంలో వనపర్తిలో చెరువులను పునరుద్ధరణ పేరుతో భారీ గోతులు చేసింది మీరు కాదా? అని, అలాంటి గోతుల కారణంగాయువకులు నీట మునిగి మరణించినప్పుడు మీరెందుకు హెలికాప్టర్లతో వారిని కాపాడలేకపోయారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు అవుతు ఉన్నా నేటికి ఇంకా సొంత ఇల్లు లేని వారు. పాత ఇళ్లల్లో నివాసం ఉంటున్నారంటే దీనికి కారణం మీ పదేళ్ల పరిపాలననే కారణమన్నారు. వనపర్తిలో వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు ప్రాణాలకు తెగించి సహాయ చర్యలు చేపట్టామని అన్నారు. మతా శిశు సంరక్షణ కేంద్రంలో నీరు నిలిచి ఇబ్బందిగా మారితే నిమిషాల్లో చర్యలు చేపట్టి పరిష్కరించామని తెలిపారు. బలిదానాలతో వచ్చిన తెలంగాణలో గత పదేళ్ల పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి వేల ఎకరాల్లో భూములు కబ్జా, వందల ఎకరాల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని డల్లాస్ సిటీ చేస్తామన్న బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని కల్లాస్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని డల్లాస్‌సిటీ చేస్తామన్న బీఆర్ ఎస్ నాయకులు రాష్ట్రాన్నికల్లాస్ చేశారని మండిపడ్డారు. విపత్తు ఇంకా ముగియకముందే లెక్కలు అడుగుతున్నారంటే మీఆలోచనవిధానంఎంత పనిచేస్తుందో మీరే నిర్ణయించుకోవాలని సూచించారు. మీలాగ భూములు కబ్జా చేసేగుణం ఎమ్మెల్యేకు లేదని, వరద సహాయచర్యల్లో తన సొంత వాహనాలను పెట్టిప్రజల కోసం పనిచేసేగుణం ఎమ్మెల్యే మేఘా రెడ్డినిఅన్నారు. త్వరలోనే హైడ్రా తరహాలో జిల్లాలోనూ వడ్రా వస్తుంది అక్రమార్కుల ఆట కట్టించడం, కబ్జాకోర్ల బండారం బయటపడే తరుణం తొందర్లోనే ఉందన్నారు. మాజీ మంత్రిగా మీ అనుభా వాలతో సలహాలు ఇవ్వలే కానీ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలపై బట్టకాల్చి మీదసే పనులు ఇకనైన మానుకుంటే ప్రజలు హర్షిస్తారని హితువు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, జంపన్న యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ఐసీ కృష్ణ, సింగోటం నాయుడు, డి వెంకటేష్ పాల్గొన్నారు.

## ధరఖాస్తుల ఆహ్వానం

**కల్వకుర్తి, ఆగస్టు04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకులకు పనిచేయుటకుగాను అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శార్వాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీష్, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం, చరిత్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో అతిథి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అర్హులైన అధ్యాపకులు ధరఖాస్తులను అందజేయాలని ఆమె సూచించారు. ధరకాస్తులను చేయు అభ్యర్థులు కనీసం 55శాతం మార్కులతో పీజీలో అర్హత కలిగి ఉండాలని, పీహెచ్‌డీ, నీట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ధరఖాస్తు దారులు 05-09-2024 సాయంత్రం 4 గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కల్వకుర్తి నందు సమర్పించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ శార్వాణి అన్నారు.

## వర్షాలకు పడిపోయిన ఇల్లు

**కొత్తకోట సెప్టెంబర్4 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని రెండవ వార్డులో బందెమ్మ ఇల్లు రాత్రి కురిసిన వర్షానికి నిద్రిస్తున్న సమయంలో పడిపోగా ఇంటి యజమాని బోయ బందెమ్మ ఆమె కుమారుడు మహేష్ నాయుడులు ప్రాణాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి పొగాకు విశ్వేశ్వర్ ఆ వార్డు కౌన్సిలర్ రాములు యాదవ్, కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ లు ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. ఇదిలా ఉండగా మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ తహశీల్దార్ వెంకటేశ్వర్లు తో మాట్లాడి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని నిరాశ్రయానికి గురైన బోయ బందెమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆశ్రమం కల్పించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఫోన్ ద్వారాకోరారు. ఇల్లు పడిపోయే దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నబోయ బందెమ్మకు మాజీజడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ ఆర్థిక సాయం చేశారు. ఇంతే కాకుండా ప్రస్తుతం వర్షాలు తగ్గి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేంతవరకు షాదిఖానలోతాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకోవాలని, బందెమ్మకుటుంబానికితరలించేఏర్పాట్లు చేశారు.



ఇంటిని పరిశీలిస్తున్న మాజీ జడ్పీటీసీ

## బాలానగర్ హైవేపై రోడ్డు ప్రమాదం

■ లారీని ఢీకొన్న బొలెరో వాహనం, డ్రైవర్ మృతి




**బాలానగర్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** బుధవారం ఉదయం 5 గం.ల సమయంలో బాలానగర్ మండల కేంద్రంలో నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ లారీని ఢీకొన్న బొలెరో వాహనం డ్రైవర్ వ్యక్తి మృతి చెందిన ఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పోతిదొడ్డి గ్రామానికి చెందిన శివయ్య (32) (ఎపి 39 వి ఈ 4878) గల బొలెరో వాహనంలో టమాటాలు తీసుకుని హైదరాబాద్ బయలుదేరాడు. బుధవారం తెల్లవారు జామున బాలానగర్ మండల కేంద్రంలో ముందుకు కదులుతూ ప్రయాణిస్తున్న లారీని శివయ్య వేగంగా ఢీకొట్టాడు. దీంతో శివయ్య బొలెరో వాహనంలో తీవ్ర గాయాలతో చిక్కుకుపోయాడు. పోలీసులు సంఘట స్థలానికి చేరుకుని శివయ్యను బయటకు తీశారు. 108 సిబ్బందిపరీక్షించి శివయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శివయ్యకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి, లారీ డ్రైవర్ గోవింద నాయక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

## నాణ్యమైన విద్యనందించాలి

**లింగాల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని డిటిడిఓ ఫిరంగి అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిటిడిఓ ఫిరంగి మాట్లాడుతూ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలనిసూచించారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలుఉన్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులు సక్రమంగా హాజరయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ మంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

◆ విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు సరికాదు

◆ ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

**కొల్లాపూర్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎవరై అధైర్యపడవద్దని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు జిల్లా అతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ముంపు బారిన పడ్డ పంట పొలాలు, కోతకు గురైన రోడ్లను, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన బాధిత రైతులను ఓదార్చారు. పశునష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టంపై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందిజేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు తాత్కాలికంగా చేయాల్సిన పనులుత్వరగా పూర్తి చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు తాత్కాలికంగాపూర్తి చేసి రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. గతంలో ఎన్నడు చూడని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించిందని, ప్రాణనష్టం జరిగిందని, పంటపొలాల్లో ఇసుక మేటలు వేసిఇండ్లు దెబ్బతిన్నాయనిరహదారులన్ని అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. కొన్నిచోట్ల బ్రిడ్జిలు సైతం కొట్టుకుపోయాయని ఆవేదనవ్యక్తం చేశారు. వరద నష్టాన్ని పరిశీలించి, బాధితులకు భరోసా కల్పించే పనిలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. ముంపు బాధితుల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అహర్నిశలుశ్రమిస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం బాధితులకు రూ.10వవేల తక్షణ సహాయం, దెబ్బతిన్న పంటలకు ప్రతి ఎకరానికి రూ.10 వేలు పరిహారంఅందిస్తామని వెల్లడించారు. పంటనష్టంపై అధికారులు నివేదిక అందగానే పరిహారం అందజేస్తామని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 6 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా అని ఇది ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతటి విపత్తుపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణలో పర్యటించి, సాయాన్ని ప్రకటించాలని కోరారు.

## కృష్ణయ్య సేవలు మరువలేనివి

**పెబ్బేరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో కొద్ది రోజుల క్రితం బ్యాంకు కృష్ణయ్య అనే వ్యక్తి మరణించడం జరిగింది. గుమ్మడం బ్యాంకులో కృష్ణయ్య వర్కర్‌గా పని చేస్తూ చుట్టు పక్కల గ్రామంలో సంబంధించిన పనులు చేస్తూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమైనటువంటి సేవలు చేసేవారు. కృష్ణయ్య అకస్మాత్తుగా చనిపోవడం వల్ల అతని యొక్క సేవలను గుర్తు చేసుకుని కృష్ణయ్య కుటుంబానికి అండగా ఉందామని పాతపల్లి గ్రామస్తులు సోషల్ మీడియా వేదికగా గ్రామ ప్రజలు, యువకులు కొందరు వారికి తోచినవిధంగా 40 వేల రూపాయలను బుధవారం కృష్ణయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ పి.రవీందర్ రాయుడు, గ్రామస్తులుఎం.నగేష్, పి.రామచంద్రయ్య, ఎం.వెంకటయ్య, ఎం.రాముడు, పి. ఉషనయ్య, బి.ఉషనయ్య, కే.శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీరాములు, ఎం. బీచుపల్లి , పి.మహేష్ టీచర్, ఏం.రాజశేఖర్, జి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో ప్రతిభ సాధించిన సోహెబ్

**బ్యాచిలర్ ఆఫ్ సైన్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన సోహెబ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లాలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫైనల్ ఇయర్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఫిజిక్స్ (హానర్స్ విత్ రీసెర్చ్) ఫైనల్ ఇయర్‌లో చక్కటి ప్రతిభ చాటి ఫస్ట్ ర్యాంక్‌తో పాటు బంగారు పతకాన్ని సాధించాడు. ఉన్నత విద్యలో ప్రతిభ సాధించి బంగారు పతకాన్ని సాధించాడు. యూనివర్సిటీ ప్రొఫెసర్ల చేతులమీదుగా ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకాన్ని అందుకున్నారు. ఉన్నత విద్యలో రాణించి చక్కటి ప్రతిభ కనబరచడంపై కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులు కోరారు.

## హైడ్రా పేదల జోలికి వెళ్లొద్దు: డాక్టర్ ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల సెప్టెంబర్4 ప్రభాతవార్త:** హైడ్రా కబ్జాదారుల, సంపన్నుల చెరువు లను ఆక్రమించిన వారి భవనాలను కూల్చడం లో ఎటువంటి తప్పులేదు కానీ. హైడ్రా పేదల జోలికి వెళ్లొద్దు అని సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నా వారి జీవనం చాలా దుర్భర పరిస్థితుల్లో గడుపుతున్నారని. చెత్త, చెదారం, మురికి వాడల్లో జీవించే వారి గుడిసెలు కూల్చొద్దని, అవసరమైతే అలాంటి వారికి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా లో మురికివాడల్లో ఉన్న గుడిసెలను కూల్చి వేయడం, వారి జీవించే హక్కు ను కాలరాసినట్టేనని వారి జీవనబాగోగులపై ప్రభుత్వం పునరాలోచించాలని, అత్యంత పేదరికంలో నివసిస్తున్న వారి పై ప్రభుత్వ చర్యలు ఎంత మాత్రం సమంజసంగా లేవని హైడ్రా పేద, మధ్య తరగతి వాళ్ళ జోలికి వెళ్లకూడదని, ప్రభుత్వం పేదల పై కక్షపూరితంగా వ్యవహరిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శేరుపల్లి(బి) పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పోషణ మాసం

**భూత్పూర్, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిదిలోని మూడో వార్డు శేరుపల్లిలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో శేరుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల ఎదుగుదలపై ఆరోగ్యాధికారులు పిల్లలు, వారి తల్లులకు తగిన కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల బరువును తూకం వేసి వారి యొక్క పెరుగుదలను నిర్ధారణ చేశారు. శారీరక ధృడత్వం కోసం పిల్లలు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లను గూర్చి వివరించారు. డాక్టర్అజ్గరీ సుల్తానా, సీహెచ్‌ఓ అయూబ్ ఖాన్, హెల్త్ సూపర్‌వైజర్ వసీం సుల్తానాతో పాటుఅంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, తిరుపతమ్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో విజయం సాధించాలి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో గత 15 రోజులుగా తెలంగాణ రాష్ట్ర పుట్ బాల్ జట్టు (సబ్ జూనియర్స్-బాలికల) ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ తెలిపారు. తెలంగాణ అన్ని జిల్లాలో నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీసు కోసం కోచ్ నాగరాజు, కల్వకుర్తి కోచ్ వెంకటరాములు ఆధ్వర్యంలో ముమ్మరంగా 15 రోజులు శిక్షణ పూర్తి చేసుకొని ఈ నెల 9న మధ్యప్రదేశ్‌లో నిర్వహించే జాతీయ టోర్నమెంట్‌కు బయలు దేరడం జరుగుతుందని పుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ అన్నారు. వారికి అన్ని విధాలుగా సహకరించిన ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి పాల్గొని విద్యార్థినులకు శుభాభివందనలు తెలిపారు. కార్యక్రమంలో పుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి విజయభాస్కర్, ఉపాధ్యక్షులు చందు ముదిరాజ్, సభ్యులు సదానందంగౌడ్, మోహన్ తదితరులు ఉన్నారు.

## పియూ ప్రొఫెసర్‌కి ఉత్తమ అవార్డు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో మైక్రో బయాలజీ విభాగానికి చెందిన డా. ఎన్.కిశోర్‌కు తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ టీచర్ అవార్డు వరించింది. ఆయన ఎంఎస్‌సి, పిహెచ్‌డి కాకతీయ యూనివర్సిటీలో పూర్తిచేసి, 2008లో మైక్రోబయోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆయన అనునిత్యం విద్యార్థులతో మమేకం అవుతూ, వారిలో సృజనాత్మకత పెంపొందించి, వారి పరిశోధనల వైపు మళ్లించారు. ఆయన గతంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా, చీఫ్ వార్డెన్‌గా, పిజి కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయి. అంతర్జాతీయ సెమినార్‌లలో బెస్ట్ అవార్డులు సైతం వచ్చాయి. ఔషధ మొక్కల సంరక్షణ కోసం 10లక్షల విలువైన ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం నుంచి పొందారు. హైదరాబాద్ పలు వ్యవసాయ పరిశ్రమలకు సైంటిఫిక్ అడ్వైజర్‌గా ఉన్నారు. బెస్ట్ టీచర్ అవార్డు పొందిన డా. కిశోర్‌ను రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో

## నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోండి

**క్రిటికల్ కేర్ యూనిట్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్4 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోండి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి రూ.23.75 కోట్ల నిధులతో నిర్మిస్తున్న క్రిటికల్‌కేర్ యూనిట్‌ను డిసెంబర్ మాసం చివరి లోగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం నర్సింగాయపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆసుపత్రి ప్రాంగణాల్లో వర్షపు నీరు ఉండి పోవడం రోగులు ఇబ్బందులు గురికావడాన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, టిఎస్‌యంఐడిసి అధికారులతో కలిసి పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని మూసివేసి షాపులు నిర్మించుకోవడాన్ని పరిశీలించిన కలెక్టర్ సరైన అనుమతులు లేకుండా నిర్మించిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. భవిష్యత్తులో ఆసుపత్రి పరిసరాల్లో నీరు చేరడం వంటి ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో జె.సి.బి తో శుభ్రం చేయించాలని సూచించారు. సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, ఒ.పి రూమ్, హైమాస్కలైట్ ప్రాంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని టి.జి.యం. ఐ.డి.సి కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్ రెడ్డిని ఆదేశించారు. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక కాలపరిమితి ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ పూర్తి చేయాల్సిన పనిని నిర్దేశించుకోవాలని సూచించారు. అనంతరం టి. దయాగ్నొస్టిక్ హబ్‌ను సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఒక చోట సి.టి స్కాన్ మరో చోట ఉండటం సరికాదని దీనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మార్చేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. మతా శిశు సంరక్షణ కేంద్రంలో లేబర్ రూమ్, పిల్లల వార్డు సందర్శించి వైద్యులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టి.జి.యం.ఐ.డి.సి కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, వైద్యులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

◆ **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



ఆసుపత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

**కొల్లాపూర్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలో అధిక వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఏరియా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాల్లో వైద్యులు మెరుగైన సేవలను అందించాలని వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, రోగులకు సేవలుఅందిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోగుల వివరాలు వారికి అందుతున్న వైద్య సౌకర్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రిలోవైద్య సేవలు ఎలా ఉన్నాయని, డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగా చేస్తున్నారా? అంటూ వైద్య చికిత్స పొందుతున్న రోగులను ఆరా తీశారు. ఆసుపత్రి ఔట్ పేషంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసియూ, ఎంఐసియు విభాగాలను పరిశీలించి, ప్రతిరోజూ ఎంత మంది పేషంట్లు వస్తున్నారని, ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారని వివరాలను ఆసుపత్రి పర్య వేక్షకులుడా. శ్రీనివాసులునుఅడిగి తెలుసు కున్నారు. వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో ఆయన స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయని ఆరాతీశారు. విషజ్వరాలు, డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్లవేళలా వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రామాపురంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి దయాలసిస్ పనితీరును పరిశీలించారు. అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం సోమశిలలో పర్యాటకులను కావలసిన సౌకర్యాలను పరిశీలించి మరుగుదొడ్ల నిర్మాణానికి కావలసిన స్థల సేకరణ కొరకుఅధికారులతో కలసిపరిశీలించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజ్, కొల్లాపూర్ తహసిల్దార్ విష్ణువర్ధన్, వైద్యులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగులు నిర్వహించుకోవాలి

**- డీఎస్పీ వెంకటేశ్వర్లు**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి పర్వదినాలను మతసామరస్యాలకతీతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్ఐ మాధవరెడ్డి అధ్యక్షతన బుధవారం శాంతి సంఘం సమావేశం అన్ని మతాల వారు, వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు నాగార్జున, విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పండుగలు నిర్వహించుకోవాలని, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. రోడ్లన్ని బ్లాక్ చేయ కుండా చూసుకోవాలని, మండపాల వద్ద మైక్ సౌండ్స్ అతిగి పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదన్నారు. వినాయక మండపాలనిర్వాహకులు తప్పనిసరిగా తమ వివరాలను ఇచ్చి నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఎస్ఐలు మహేందర్, వీరబాబు, కురుమూర్తి, వెంకట్‌రెడ్డి, అన్ని మతాల మత పెద్దలు, వినాయక మండప నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## హైకోర్టు తీర్పు పట్ల రైస్ మిల్లర్ల హర్షం

**- కోర్టు తీర్పు మిలర్లకు భారీ ఊరటనిచ్చింది : తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోవిందు శ్రీనివాస్**

కల్వకుర్తి, ఆగస్టు 04 ప్రభాతవార్త: సీఎంఆర్ వడ్ల విషయంలో రాష్ట్ర హైకోర్టు తీర్పు హర్షణీయమని తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోవిందు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ విషయంలో కోర్టు తీర్పు మిల్లర్లకు భారీ ఊరటనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. పోరసం మండల శాఖ అధికారులు, కలెక్టర్లు సీఎంఆర్ విషయంలో సకాలంలో చెల్లించని మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెడుతామనడం ఆస్తులను అటాచ్ చేస్తామనడంపై హైకోర్టు మిల్లర్లకు అనుకూలంగా తీర్పునివ్వడం సంతోషదాయకమని వడ్లను ఎలాంటి రుసుము లేకుండా రైస్ మిల్లరు నిల్వ చేశారని ఆయన అన్నారు. భారీగా సేకరించిన వడ్లను తాము కాపాడాలన్నారు. ప్రభుత్వానికి చెల్లించే బియ్యాన్ని సకాలంలో అందిస్తామన్నారు.

### ఘనంగా కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి జన్మదినోత్సవం

**జడ్చర్ల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వవార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ వార్డులో బిఆర్ఎస్ నాయకులతో పాటు యువజన సంఘాలు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో



దాచేపల్లిచంద్రయ్య, రఘు, గోవిందుసాయి, జస్వంత్ తదితర కాలనీ వాసులు ఉన్నారు.